01ATP23F_01ATP23F.qxd 23-06-2025 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 24 జూన్ 2025 పేజీలు : 04

# అమరావతిలో సుపరిపాలనలో తొలి అడుగు రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, మంత్రులు




సమావేశంలో పాల్గొన్న మంత్రులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు

**అనంతపురం, జూన్ 23 ప్రభాతవార్త బ్యూరో**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అమరావతిలో సోమవారం ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, సురేంద్రబాబు, పల్లె సింధూర రెడ్డి, గుమ్మనూరు జయరాం, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, జెసి అస్మిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ కార్యక్రమాలు ఇక ముందు అందించే కార్యక్రమాల విధి విధానాలపై రాష్ట్రంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నాం, ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది, అనే అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. అదే విధంగా రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రానికి రాబోయే పెట్టుబడులు, నియోజకవర్గాల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర 2047 పై ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అందరికి దిశా నిర్దేశం చేశారు.

# ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి లోకేష్

- యువత పోరు నుంచి దృష్టి మరల్చేందుకే సింగయ్య మరణంపై ఫెక్ వీడియో
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత విమర్శ. - హామీల అమలు కోసం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన నిరుద్యోగులు,- కలెక్టరేట్ వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ ధర్నా




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత.సిటీ ,డిఆర్ఓ కు వినతిపత్రం అందిస్తున్న యువజన విభాగం నేతలు

**అనంతపురం సిటి, జూన్ 23 ప్రభాతవార్త**



సిటీ 3.కార్యక్రమంకు హాజరైన యువత,నాయకులు

హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలని గతంలో నారా లోకేష్ చెప్పారని ఇప్పుడు చంద్రబాబు కాలర్ పట్టుకోవాలా? పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలా? లోకేష్ కాలర్ పట్టుకోవాలా? అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు.వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యువత పోరు ధర్నాను జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించారు. కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం లు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రినారాలోకేష్‌లకు యువత సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. యువత పోరు నుంచి దృష్టి మరల్చేందుకే సింగయ్య మరణానికి సంబంధించి ఫేక్ వీడియోలను తెరపైకి తెచ్చారని విమర్శించారు. ఇటీవల మహానాడులో దివంగత ఎన్టీఆర్ ఏఐ వీడియోతో ఆయన చెప్పని విషయాలను కూడా చెప్పించారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం మెడలు వంచుతామని స్పష్టం చేశారు.వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు తనకాలర్ పట్టుకోవాలని యువగళం పాద యాత్రలో నారా లోకేష్ చెప్పారని . ఏడాది కాలంలో హామీలు అమలు చేయలేదని, కాలర్ కాదు.. జుట్టు పట్టుకునేందుకు అంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగం ఇవ్వకపోతే నెలకు రూ.3 నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. కానీ ఏడాది గడిచినా ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే కోతలు, నిబంధనలు లేకుండా తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పుడు రూ.13 వేలే ఇస్తున్నారని, మిగిలిన రూ.2 వేలు. హామీలు అమలు చేయాలని ఎవరైనా,ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు.వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే వరకు వైసీపీ పోరాటం చేస్తుందని తెలిపారు.గతంలో జగన్ పాలనలో క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అందించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేలాది మంది ఉద్యోగాలు తొలగించారని విమర్శించారు.వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్ల మారుతినాయుడు మాట్లాడుతూ యువగళం సందర్భంగా యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో లోకేష్, పవన్‌కళ్యాణ్‌లకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు.అనంతరం డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రా రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌస్‌బేగ్,అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, సైపుల్లా బేగ్, నరసింహులు, ఓబిరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్,యువజన విభాగం నేతలు శ్రీనివాసదత్త, దాదా ఖలందర్, గోచర్ల ప్రతాప్,లోకనాథ్‌రెడ్డి, సురేష్, సభ్యులు కుళ్లాయప్ప, సోహెల్, సాయికృష్ణ,తలారి చరణ్,మణికంఠ రాయల్, బాబు, మైను, బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి లౌకిక వాదానికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

- 11 సంవత్సరాల బిజెపి పాలనలో పెరిగిన పేదరికం, నిరుద్యోగం, అవినీతి - బిజెపితో దేశానికి పొంచి ఉన్న ప్రమాదం
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా ముందుకు సాగుదాం - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, అనంతపురం నగర వీధిలో ర్యాలీ నిర్వహిస్తున్న కమ్యునిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు

**అనంతపురం, జూన్ 23 ప్రభాతవార్త బ్యూరో**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లౌకిక వాదానికి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఘాతం, కలిగించే విధానాలను అనుసరిస్తోందని దీనివల్ల దేశానికి ప్రమాదకరమని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. సోమవారం అనంతపురంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు అధ్యక్షయతన జరిగిన నగర మహాసభలలో రామకృష్ణ ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల, మతాల మధ్య ఘర్షణ సృష్టించి రాజకీయ లబ్ది పొందడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపిపార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఒక్క మంచి పని కూడా చెప్పుకోవడానికి ఏమీ లేదని అన్నారు. అసత్యపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి దేశ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులను కార్మికులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో 14.60 కోట్ల మంది ప్రజలు ఇప్పటికీ పేదరికంలో మగ్గుతున్నారని అంతేకాకుండా విచ్చలవిడిగా అవినీతి, నిరుద్యోగం పెరిగిందన్నారు. దేశంలో ఒకశాతం ఉన్న సంపన్నవర్గాలవారికి దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఒక శాతం కోటీశ్వరుల చేతిలోనే 40 శాతం దేశ సంపద ఉందని మోడీ ప్రభుత్వంలో వారు మరింత కోటీశ్వరులుగా పెరిగారని తెలిపారు. బిజెపి విధానాలను ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వ ల్ల దేశంలో అన్ని మతాలు, కులాలు వారు ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని అయితే బిజెపి ప్రభుత్వం మాత్రం భారత రాజ్యాంగాన్ని తొలగించి దేశంలోనే ప్రజల యొక్క ఐక్యతను చెడు కొట్టడానికి చర్యలు చేపడుతుందన్నారు. ప్రజలందరూ కూడా దీనిని ఐక్యతతో వ్యతిరేకించాలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారని ట్రంపు విధానాలను కూడా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో శాంతి నెలకునాలంటే కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో సిపిఐ అగ్రభాగాన నిలిచిందని స్వతంత్రం కోసం సిపిఐకి చెందిన ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని ఎంతోమంది అగ్ర నాయకులు జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. భారతదేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలను నిర్వహించిన చరిత్ర ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతపురం జిల్లాలో కూడా సిపిఐ అనేక భూ పోరాటాలను నిర్వహించి పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. ఎంతోమంది భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించిందన్నారు. రాష్ట్ర పార్టీ ఏ పిలుపు ఇచ్చి న అనంతపురం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు విజయవంతం చేయడంలో అగ్రభాగాల ఉంటారని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఐ సుదీర్ఘంగా ప్రజా సమస్యలపై పేదల పక్షాన పోరాటంలో ఇతర రాజకీయ పార్టీల కంటే ముందంజలో వున్నామన్నారు.రాష్ట్ర సమితి ప్రతి పిలుపును విజయవంతంగా చేపట్టిన ఘనత పోరాటంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తలకు చెందుతుందని జాఫర్ తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ.. జిల్లా రైతాంగ సమస్యల పై రైతులను కూడగట్టుకుని పోరాటం చేయడంలో కీలకపాత్ర పోషించామని సాగునీటి ఉద్యమం, పండ్ల తోటల రైతాంగ సమస్యలు, రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ బ్యాంకు రుణాలు తదితర వాటిపై చేసిన పోరాటాలను సభలో వివరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని తుడిచి పెట్టుకొని పోయోవిధంగా ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగుతుందని ఈ విధానాన్ని వ్యతిరేకించేది కేవలం కమ్యూనిస్టు పార్టీనేనని ఆ శక్తి సామర్థ్యము ఉండేది కూడా కమ్యూనిస్టు కార్యకర్తలేనని రాజారెడ్డి పేర్కొన్నారు. కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం సిపిఐ పోరాడుతూనే వుంటుందని ఆయన తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాన్సన్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతిలు మాట్లాడారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష కుమార్, నగర సిపిఐ సహాయ కార్యదర్శులు బి.రమణయ్య, అల్లీపూర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, చేతి వృత్తి దారుల సంఘం రాష్ట్ర నాయకులు వై. ఎస్.రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షయ, ప్రధాన కార్యదర్శి హనుమంతు రాయుడు, కె.కుళ్లాయి స్వామి వేదికపై ఆశీనులైనారు. ఏఐటియుసి నగర అధ్యక్ష్య కార్యదర్శి చిరంజీవి, కృష్ణుడు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, ఈశ్వరయ్య, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మహా సభ ప్రారంభానికి ముందు రాష్ట్ర వృత్తి దారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సి.లింగమయ్య వేలాది కార్యకర్తల నినాదాల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి జాఫర్ సమక్షంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి పాడిన పాటలు కార్యకర్తలను బాగా ఆకట్టుకున్నాయి. యువకులు, మహిళలు దాదాపు ఐదు వందలకు పైగా ఎర్ర వస్త్రాలు ధరించి ఎర్ర జెండాలను చేత పట్టుకొని సాగిన ర్యాలీ అనంత పుర ప్రజలను బాగా ఆకట్టుకోవడం విశేషము. దీన్ని అంతటిని వీక్షించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సిపిఐ నగర సమితిని అభినందించారు.


# కళ్యాణదుర్గంలో మీసేవ కేంద్రంగా కోట్లలో ఈ స్టాంప్ కుంభకోణం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎస్సార్ కన్స్ట్రక్షన్ కంపెనీ అంతర్గత ఆడిట్లో రూ.70 లక్షలు ఫ్రాడ్ జరిగినట్లు గా గుర్తింపు**

**కళ్యాణదుర్గం, జూన్ 23 ప్రభాతవార్త:**



మీసేవ నిర్వాహకుడు బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు



కళ్యాణదుర్గంలో మీసేవ కేంద్రం

కళ్యాణదుర్గం పట్టణములోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మీ సేవ నిర్వాహకుడు బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు ఈ స్టాంపు విక్రయాలలో తనకున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్టాంపులు జారీ చేసే సందర్భంలో అంకెలు మార్చి కోట్ల రూపాయలలో అవినీతి అక్రమాలకు పాల్పడిన సంఘటన సంచలనం సృష్టిస్తోంది. ఈ తతంగంపై సంబంధిత స్టాంపు డ్యూటీ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా శాఖలు గత రెండు మూడు మాసాలుగా పరిశీలన జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వారం రోజులుగా నిఘా వర్గాలు కళ్యాణదుర్గం పట్టణంలో తిష్ట వేసి మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప కదలికలపై నిఘా ఉంచడమే కాకుండా మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి పలు అంశాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. దర్యాప్తు చేసిన పోలీసు బృందం ఆదివారం అర్ధరాత్రి మీసేవ బాబు అలియాస్ ఎర్రప్పను అరెస్టు చేసి, విచారణ కోసం విజయవాడకు తీసుకువెళ్లినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా అనంతపురం పట్టణానికి చెందిన ఎస్సార్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మీసేవ బాబు భార్య కట్ట భార్గవి స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అదీకృతగా లైసెన్సు ఉండటంతో వారి వద్ద నుండి తమ వ్యాపార లావాదేవీలకు ఈ స్టాంపులను కొనుగోలు చేస్తూ ఉండేవారమని, దీంతోపాటు ఆ సంస్థతో మీసేవ బాబుకు అనుబంధం ఉండటంతో ఆ సంస్థకు సంబంధించిన స్టాంపు లావాదేవీలు సాగుతూ ఉండేవి. అయితే లక్ష రూపాయల ఈ స్టాంపు ముఖ వ్యాల్యూ ఉంటే వెబ్సైట్లో కేవలం 100 రూపాయలుగా చూపబడినట్లు అంతర్గత ఆడిట్లో వెల్లడైనట్లు ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి గుంటూరు సతీష్ సంస్థ తరపున ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు. తమ కంపెనీ కొనుగోలు చేసిన ఈ స్టాంపులలో సుమారు 70 లక్షల మేరకు అవినీతి జరిగినట్లు అంతర్గత ఆడిట్లో స్పష్టమైనట్లు ఆ కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. అంతేకాకుండా ఈ సంఘటనపై పోలీసులకు కూడా ఈమేరకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ తతంగమంతా 2022 నుండి నిరాఘాటంగా సాగినట్లు బహిర్గతమైంది. పూర్తిస్థాయిలో దర్యాప్తు తెలిపితే ఎన్ని కోట్లు ప్రభుత్వ ఈ స్టాంపుల ఆదాయానికి గండి పడిందో స్పష్టమవుతుందని భావిస్తున్నారు. ఈ సంఘటన కళ్యాణదుర్గం ప్రాంతంలోనే కాకుండా జిల్లా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుండటంలో సందేహం లేదు. ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ స్థానిక ప్రజాప్రతినిధికి సంబంధించి ఉండటంతో ఆ కోణంలో ప్రజలు, పార్టీ వర్గాలు వివిధ కోణాలలో రకరకాలుగా చర్చించుకోవడం గమనార్హం

# మీసేవ బాబుపై మేమే పోలీసులకు ఫిర్యాదు చేశాం

- నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపులు విషయంలో మోసం చేశారు
- మా సంస్థకు ఎంతో మంచి పేరుంది..
- ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి సతీష్ బాబు వెల్లడి

**అనంతపురం, జూన్ 23, (ప్రభాతవార్త బ్యూరో)**

మా సంస్థకు ఎంతో పేరుంది. మేము ఎలాంటి అవినీతి, చట్టవిరుద్ధ కార్యక్రమాలకు సహకరించం. అయితే మా విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఈ సంఘటన జరిగిందని, అందుకే కళ్యాణదుర్గంలోని మీసేవబాబు అలియాస్ ఎర్రప్ప తదితరులపై నాన్ జ్యూడిషియల్ స్టాంపులు, ఈ స్టాంపుల విషయంలో విచారణ చేయాలని పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ తరపున గుంటూరు ప్రతినిధి సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. మాసంస్థ దైనందిక కార్యక్రమాల్లో భాగంగా అగ్రిమెంట్లకు, రుణదాతలకు సంబంధించి నాన్‌జ్యూడిషియల్ ఈ స్టాంపులు అవసరం పెద్ద ఎత్తున అవుతుంటాయి. అందులో భాగంగా ఎర్రప్ప బోయ అలియాస్ మీసేవ బాబు సతీమణి కట్ట భార్గవిని ఇందుకు సంబంధించి 2022లో పరిచయం చేశారు. ఆమె స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదికృత ఏజెంట్ గా పలానా ఏజెంట్ నెంబర్ తో పరిచయం చేసినట్లు ఆయన వెల్లడించారు. అప్పట్నుంచి నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపుల కోసం బ్యాంకు నుంచి తగిన మొత్తాన్ని చెల్లించి వారి నుంచి కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇటీవల కాలంలో మా అకౌంట్స్ సిబ్బంది ఆడిట్ చేస్తుండగా ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రేపు ఫోల్డర్ లోకి వెళ్లి మా సిబ్బంది పరిశీలించగా అనేక ఆసక్తికరమైన విషయాలు విడయాయని, నూరు రూపాయలు చేసే నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపులను సున్నలు పెట్టి లక్ష రూపాయలు చూపించి తయారు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వెబ్సైట్లో చూపించిన దానికి, అసలు స్టాంపులకు పెద్ద తేడా ఉందని గుర్తించినట్లు ఆయన తెలిపారు. లక్ష రూపాయలు విలువచేసే నాన్ జ్యూడిషియల్ ఈ స్టాంపులను వారితో పలు సందర్భాల్లో కొనుగోలు చేసినట్లు ఆ సంస్థ తెలియజేసింది. అందుకే స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ అవినీతి,మోసాలకు పాల్పడిందని కారణంతో ఆ కంపెనీకి సంబంధించిన మోహన్ బాబు, కట్టా భార్గవి, ఎర్రప్ప బోయ అలియాస్ ఎర్రప్పలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, చట్టపకారం తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులు కోరినట్లు,, ఇలాంటి వాటికి మా సంస్థ ప్రోత్సహించిందని ప్రోత్సహించదని ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ సంస్థ వెల్లడించింది

# అసాంఘిక శక్తులను ఉపేక్షించేది లేదు-జిల్లా ఎస్పీ వి.రత్న

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లా ఎస్పీ వి.రత్న

జిల్లాలో పోలీసు యంత్రాంగం శాంతి భద్రతల ధ్యేయంగా పనిచేస్తుందని, అసాంఘిక శక్తులను ఎవరిని ఉపేక్షించేది లేదని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ఇటీవల కాలంలో పటిష్టమైన ఎన్ఫోర్స్మెంట్ వర్క్ తో నేరాల తగ్గుముఖం పట్టే విధంగా పోలీసు వ్యవస్థ పని చేస్తోందన్నారు. ఆర్థిక నేరాలకు, గొడవలకు, దౌర్జన్యాలకు, మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు, చట్ట పరిధిలో విచారించి కేసు నమోదు చేస్తున్నామన్నారు. ఇటీవలే కొత్త చెరువులో జరిగిన ఒక స్థల గొడవ వివాదంలో, మొరి మి శెట్టి పాండు కీలక సూత్రధారి కావడంతోపాటు, వ్యాపారాలు కంపెనీల పేరుతో, ఆర్థిక నేరాలకు ,మోసాలకు పాల్పడి ఎంతోమందిని మోసగిం చారని బాధితుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ముద్దాయి పై దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆర్థిక నేరాలకు, మోసాలకు పాల్పడిన ఘటన లలో ఇప్పటికే 48 కేసులు పైగా నమోదు అవ్వడం జరిగిందన్నారు. అతని గత చరిత్ర, నేరాల ఆధారంగా ఈ ముద్దా యిని అరెస్టు చేసి విచారిం చడం జరిగిం దని ఇందులో అతడు చేసిన మోసా లను అంగీకరిం చారన్నారు. అంతేతప్ప ఎక్కడా పోలీసులు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయలేద న్నారు. ఆదివారం ముద్దాయి ని అరెస్టు చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయస్థానం ముందు హాజర పరిచి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఎలాంటి ఆధారా లు లేకుండా పోలీసులపై నిరాధా రమైన ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామని ఎస్పీ ఓ ప్రకటనలో తెలియజేశారు.

02ATP27_02ATP27.qxd 23-06-2025 PM 10:38 Page 1



# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచండి

## కమిషనర్‌ను కోరిన మాజీ కౌన్సిలర్లు

హిందూపురం జూన్ 23 ప్రభాతవార్త



పుష్పగుచ్ఛం అందిస్తున్న నీలూరి దంపతులు

మున్సిపాలిటీ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో వివిధ వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నీలూరి వెంకటరాముడు, నీలూరి సంజీవమ్మ దంపతులు కమిషనర్ మల్లికార్జున ను కోరారు. మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జునను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా తాము ప్రాతినిధ్యం వహించి నసమయంలో కమిషనర్ గా మల్లికార్జున తో కలిసి అభివృద్ధి పనుల కోసం పని చేసిన అనుభవాలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ముదిరెడ్డిపల్లి ప్రాంతంలో నూతన డ్రైనేజీల నిర్మాణం, కొత్తగా సిమెంట్ రోడ్లు వేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. ప్రజలకు కనీస అవసరాలను తప్పకుండా నెరవేరుస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.

# నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

హిందూపురం టౌన్ జూన్ 23 ప్రభాతవార్త



భూమి పూజ నిర్వహించిన నాయకులు

పట్టణంలోని వెూతుకుపల్లి 21వ వార్డులో నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి సోమవారం సాయంత్రం భూమి పూజ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ వీండియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ స్థలం సంబంధించి కొద్దిరోజులుగా వివాదం రాగా నీటి ప్లాంట్ ఏర్పాటుకు చంద్రమోహన్ ముందుకు రావడంతో ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ప్రజలకు మెరుగైన మంచినీటి సదుపాయం కల్పించేందుకు ప్లాంట్ నిర్మాణం చేస్తున్నట్లు ఆయన వివరించారు

# 27 న జగన్నాథ రథయాత్రకు తరలిరండి

## ఇస్కాన్ ప్రతినిధులు పిలుపు




గోడపత్రికలు విడుదల చేస్తున్న ప్రతినిధులు

హిందూపురం జూన్ 23 ప్రభాతవార్త

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ఈనెల 27న హిందూపురం పట్టణంలో తలపెట్టిన జగన్నాథ రథయాత్రకు హిందూ బంధువులు తరలిరావాలని ఇస్కాన్ హిందూపురం ప్రతినిధి కృష్ణ మాధవ ప్రభు, ప్రతినిధులు పామిశెట్టి చంద్రశేఖర్, మంచాల మారుతి తదితరులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూరీ క్షేత్రంలో బలరామకృష్ణులు సుభద్ర దేవి మహా రథయాత్ర ఈనెల 27న జరుగుతున్న క్రమంలో ప్రపంచవ్యాప్తంగా అన్నిచోట్ల జగన్నాథ రథయాత్ర జరుగుతుందని హిందూపురంలో కూడా అదే రోజు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముదిరెడ్డిపల్లి లోని చౌడేశ్వరి కళ్యాణమండపం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు రథయాత్ర ప్రారంభమై ప్రధాన రహదారుల మీదుగా సాగుతూ శ్రీ వాసవి ధర్మశాలకు సాయంకాలం చేరుతుందని తెలిపారు. అనంతరం శ్రీకృష్ణ భగవానుని లీలా ప్రదర్శనలు, తదుపరి భక్తులకు తీర్థప్రసాదల వితరణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతా వెంకటేష్, బండారు కిషోర్, మేస్త్రి గంగప్ప, నామ సంకీర్తన దాస్ పాల్గొన్నారు.

# తహసిల్దారుకు వినతి పత్రం అందచేసిన సచివాలయం సర్వేయర్లు



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 23. ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని సర్వేయర్లు మండల తహసీల్దార్ అర్ సుమతి మరియు ఎంపీ డి ఓ రంగనాయకులు కు వినతి పత్రం అందచేసి ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలాలలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలనియదేవిడంగా అంతర్ జిల్లాలకు సైతం బదిలీలు కోరుతూ తమ న్యాయ పరమైన విన్నపాలు పరిష్కారం చూపేవరకు పెన్ డౌన్ కార్య క్రమం నిర్వహిస్తూ శాంతియుతంగా నల్ల బ్రాడ్జిలు ధరించుకొని తమ యొక్క నిరసన కార్యక్రమం తెలి చేయడం జరిగింది

# ఉద్యాన పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

కంబదూరు, జూన్ 23, ప్రభాతవార్త

కంబదూరు మండల వ్యాప్తంగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి గౌసియాబి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ లో టమోటా, బీర, కళింగర, కర్బుజా, వంటి పంటలు సాగు చేస్తున్న రైతన్నలు వర్షాభావ పరిస్థితులలో ఉద్యాన శాఖ అధికారుల సూచనల మేరకు సాగు మెలకువలను పాటించాలని సూచించారు. ఆకుముడుచు తెగులు, బ్యాక్టీరియా తెగులుసోకి క్రమేణ మచ్చలుఏర్పడి పంటలు ఎండిపోతుంటాయాని అన్నారు. వాటి నివారణ కోసం క్లోరోథాలోనిల్, ప్రోపికొనజోల్ వంటి మందులను నీటిలో కలిపి 15 రోజుల రోజుల వ్యవధిలో 3 లేక 4 సార్లు అధికారుల సూచనలతో పిచికారి చేసుకోవాలని తెలియజేశారు . మచ్చల నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్, స్టెప్టోమైసిన్ మందులను పది రోజుల వ్యవధిలో పిచికారి చేయాలన్నారు. అప్పుడే రైతులకు పంట దిగుబడి సరైన ధరలు లభిస్తాయని ఆమె తెలిపారు. సందేహాలున్న రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

తాడిమర్రి జూన్ 23 (ప్రభాతవార్త)



డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

మండల వ్యాప్తంగా బూత్ కమిటీల పరిధిలో సోమవారం డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడుని అనికొనియాడారు. అలాంటి మహనీయుడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అను గుత్తి రమణ ,నాగభూషణ బూత్ కమిటీ అధ్యక్షుడు దేవరహర్షిత, ఆర్వేటి గంగాధర్, రామాంజనేయులు, తిరుపతయ్య, రాజశేఖర్ నాయుడు, సదాశివుడు, చిత్ర సూరి, నారాయణస్వామి, కప్పల ప్రసాద్, గొంగటి రమేష్, మరువపల్లినరసింహులు, తో పాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# తిరుపతి దర్శనానికి వెళ్తూ రైలు కిందపడి వ్యక్తి దుర్మరణం

తాడిమర్రి జూన్ 23 (ప్రభాతవార్త)





రైలు ప్రమాదంలో మృతి చెందిన కల్లే సుధాకర్, మృతుడు సుధాకర్ (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన కల్లే శ్రీరాములు కుమారుడు కల్లె సుధాకర్ (25)సం, రైలు కిందపడి దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే ఆదివారం ఆత్మకూరు గ్రామం నుండి తిరుపతికి వెళ్లేందుకు అనంతపురం రైల్వే స్టేషన్ కు చేరుకున్న సుధాకర్ అర్ధరాత్రి12:30 గంటల సమయంలో రైలు స్టేషన్ నుండి కదులుతున్న సమయంలో హడావుడిగా రైలు ఎక్కేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి తీవ్ర గాయాల బారినపడి దుర్మరణం చెందారు. తిరుపతి దైవ దర్శనానికి వెళ్లి వస్తానని చెప్పివెళ్లిన ఒక్కగానొక్కకుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తండ్రి శ్రీరాములు తో పాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. జరిగిన సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# వాలంటీర్ విభాగం మండల అధ్యక్షునిగా హరికుమార్

కంబదూరు, జూన్ 23, ప్రభాత వార్త



హరి కుమార్

కంబదూరు మండలం వాలంటీర్ అధ్యక్షునిగా అండేపల్లి హరికుమార్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం పత్రిక ప్రకటన రూపంలో తెలిపింది. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అనుబంధ విభాగంలో చోటు కల్పించినందుకు వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సమన్వయకర్త తలారి రంగయ్య, తిప్పే స్వామి, ఉమ మహేశ్వర నాయుడు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల ట్రిపుల్ ఈఈఈ విభాగాధిపతి వై.సురేష్‌బాబు బదిలీ

- 7 సంవత్సరాలపాటు విశిష్ట సేవలందించి అందరిచే మన్ననలు

ఉరవకొండ, జూన్ 23 ప్రభాతవార్త



రిలీవింగ్ ఆర్డర్‌ను ప్రిన్సిపాల్ కె.అష్రాఫ్ అలీ నుండి అందుకొంటున్న ట్రిపుల్ ఈఈఈ విభాగాధిపతి వై.సురేష్‌బాబు

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ట్రిపుల్ ఈఈఈ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న వై.సురేష్‌బాబు బదిలీ అయ్యారు. 7 సంవత్సరాల 5 నెలలపాటు ఇక్కడ సేవలందించగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన్ను బేతంచెర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ కె.అష్రాఫ్ అలీను కలిసి రిలీవయ్యారు. వై.సురేష్‌బాబు కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కోర్సుకు సంబంధించిన ప్రయోగశాలను అభివృద్ధి చేయడంలో సహకారం అందించారు. అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలోనూ ప్రత్యేక చొరవ కనబర్చారు. దాదాపు 10 పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకొని ఆయా పరిశ్రమల్లో విద్యార్థులకు శిక్షణ అవకాశం కల్పించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడులను దూరంచేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. పాలిటెక్నిక్ వెల్నెస్ టీం సభ్యుడిగా, ర్యాగింగ్ నివారణ కమిటీ సభ్యుడిగా, మీడియా కోఆర్డినేషన్ ప్రతినిధిగా, కౌన్సిలింగ్ అధికారిగా సేవలందించారు. ఈ సందర్భంగా వై.సురేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగ ప్రస్తానంలో సహకరించిన ప్రిన్సిపాల్, సిబ్బంది, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసి బడుగు ప్రజల్ని కాపాడండి


కనేకల్లు జూన్ 23 ప్రభాతవార్త


ఆర్డిటి సమస్త నిర్వహిస్తున్న సేవలు తాత్కాలికంగా నిలిపివేయడంతో మండలంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆర్డిటి సమస్తకు కేంద్రం నుండి ఇచ్చే రెన్యువల్ ఎఫ్‌సిఆర్ఏ ఆమోదం పొందేలా చూడాలని కనేకల్ మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంటగ్రామంలో సర్పంచ్ వన్నూరమ్మ ఎర్రగుంట పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వన్నూరమ్మ హనుమంతుమాట్లాడుతూ ఆర్డిటిఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేసేటట్లుగా జిల్లా మంత్రుల ఎమ్మెల్యేలు ద్వారా కేంద్ర ప్రభుతానికి ఒత్తిడి తేవాలన్నారు. అనంతపురం జిల్లా కరువు కాటకాలకు పెట్టింది పేరు అలాంటి కరవు జిల్లాలో ఆర్డిటి సంస్థ దాదాపు గత 30 సంవత్సరాల నుండి వెనుకబడిన పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో ఆసరాగా నిలిచిందన్నారు. ప్రభుత్వంతో సమానంగా పేదలకు ఆర్డిటి సేవలు అందినాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు రెన్యువల్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యమంలో వైసీపీ సీనియర్ నాయకుడు హనుమంత సిడిసి మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లేని భూమిని ఉందని నమోదు చేసి ఇబ్బందులు పెడుతున్నారు..!

-పేద చేనేత కార్మికురాలికి కోనాపురంలో 11.72 ఎకరాల భూమి ఉన్నట్లు సృష్టి-తల్లికి వందనం సాయం అందకపోగా ఇతర పథకాలు కూడా అందరి పరిస్థితి-రికార్డుల్లో భూమిని తొలగించి న్యాయం చేయాలంటున్న బాధితురాలు మీనాక్షి






లేని భూమిని ఉన్నట్లు రికార్డుల్లో నమోదుచేసి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత చేనేత కార్మికురాలు మీనాక్షి, 11.72 ఎకరాల భూమి కోనాపురంలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదైన దృశ్యం , భూమిలేదని తహశీల్దార్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం

ఉరవకొండ, జూన్ 23 ప్రభాతవార్త

తనకు ఉన్న ఊరితోపాటు ఎక్కడ కూడా సెంటు భూమి లేకపోయినా రెవెన్యూ అధికారులు మాత్రం మండలపరిధిలోని కోనాపురం గ్రామంలో 11.72 ఎకరాల భూమి ఉందని నమోదుచేసి ఇబ్బందులను సృష్టించారని ఉరవకొండ పట్టణానికి చెందిన పేద చేనేత కార్మికురాలు మీనాక్షి ఆవేదన వ్యక్తం చేస్తోంది. అధికారులు చేసిన తప్పిదంతో తన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందే అవకాశం లేకుండా పోతుందని ఆమె వాపోతోంది. తాము పట్టణంలోని 10వ వార్డు భద్రప్ప బావి వీధిలో నివాసముంటూ భార్యా భర్తలం ఇద్దరం మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నామని అయితే తమకు కోనాపురం గ్రామంలోని సర్వే నంబర్ 197లో 1.94 ఎకరాలు, సర్వే నంబర్ 304లో 9.78 ఎకరాలు భూమి ఉందని రికార్డుల్లో నమోదైందని దీని కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన తల్లికి వందనం పథకం ద్వారా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమార్తె భావనకు 15,000 రూపాయలు సాయం అందకుండా పోయిందన్నారు. రికార్డుల నుండి లేని భూమిని తొలగించకపోతే తమ రేషన్‌కార్డు, భర్త పురుషోత్తంకు వచ్చే చేనేత పింఛన్ సైతం రాకుండా పోయే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ విషయమై తహశీల్దార్‌ను కలిస్తే నాకు, నా భర్తకు ఉరవకొండ మండలంలో ఎక్కడా భూమి లేదని నిర్ధారిస్తూ మండల తహశీల్దార్ దృవీకరణ పత్రం జారీ చేశారని అయితే రికార్డుల నుండి మాత్రం భూమిని తొలగించలేదని వాపోయింది. రికార్డుల్లో భూమిని తొలగించి తమకు న్యాయం చేయాలని బాధితురాలు మీనాక్షి వేడుకొంటోంది.

# హౌసింగ్ ఏఇగా నరేష్ బాధ్యతల స్వీకరణ

లేపాక్షి, జూన్ 23 ప్రభాతవార్త



బాధ్యతలు చేపట్టిన నరేష్

లేపాక్షి మండల హౌసింగ్ ఏఇగా నరేష్ సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. గతంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా లేపాక్షి మండలంలోనే పనిచేశారు. ఇటీవల హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌కు హౌసింగ్ ఏఇగా పదోన్నతి కల్పించారు. దీంతో ఆయన సోమవారం లేపాక్షి హౌసింగ్ కార్యాలయంలో ఏఇగా బాధ్యతలు చేపట్టారు.

# ఇళ్లు లేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయండి

-తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన సిపిఐ నాయకులు



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ మండల కార్యదర్శి

లేపాక్షి, జూన్ 23 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని కంచిసముద్రం రెవిన్యూ పొలంలోని 279-5లో 58 సెంట్ల ప్రభుత్వ స్థలం వుందని అందులో భూమిలేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప సోమవారం తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో గతంలో భూ పోరాటాలు చేశామని, ఆ స్థలంలో ఇళ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వకపోతే భూ పోరాటం ద్వారా సిపిఐ భూమిని పంచడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఇంటి పట్టాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, గౌతమ్, ప్రేమావతి, సరోజమ్మ, సుబ్బమ్మ, చిన్న గంగమ్మ, ప్రభావతి, నాగమణి, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

లేపాక్షి, జూన్ 23 ప్రభాతవార్త




శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

మండల కేంద్రమైన లేపాక్షిలో సోమవారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారన్నారు. భారత పౌరులు కాశ్మీర్‌లో స్థిరపడకుండా చేసిన అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు వ్యతిరేకంగా పోరాటం సాగించారన్నారు. ఈ సందర్భంగా ముఖర్జీని జైల్లో వేయగా అనారోగ్యంతో మృతి చెందారన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి వుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు చంద్రశేఖర్, నీరుగంటి ఆంజనేయులు, యువమోర్చా మండల అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు నాగరాజప్ప, తిప్పన్న, కుమార్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలి - సిపిఎం

గుత్తి, జూన్ 23 ప్రభాతవార్త



కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలోని పలు కాలనీలతో పాటు వీరారెడ్డి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ సమస్యల గురించి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఫలితం శూన్యమైందని వాపోయారు. అనంతరం కమీషనర్ జబ్బార్‌మియాకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, మల్లికార్జున, రమేష్, నవీన్, అశోక్, రంగస్వామి, చందు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి - సిపిఐ

గుత్తి, జూన్ 23 ప్రభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, మిగులు భూముల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రామదాసు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా సర్వే చేయించి బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజుయాదవ్, రమేష్‌బాబు, వెంకటరాముడు, నరసింహయ్య, నజీర్, షఫీ, డేనియల్, రామకృష్ణ, మహమ్మద్, రసూల్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులను కాదని అనర్హులకు ఉచిత విత్తనం కట్టబెడతారా..?!

-ఏవోను నిలదీసిన లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

-గ్రామంలోని అర్హులందరికీ విత్తనం అందించాలని డిమాండ్



ఏవోను నిలదీస్తున్న లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

ఉరవకొండ, జూన్ 23 ప్రభాతవార్త

జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం కింద అర్హులను కాదని అనర్హులకు ఉచిత వేరుశెనగ విత్తనకాయలను ఎలాపంపిణీచేస్తారని అంతా మీకిష్టమొచ్చినట్లు చేస్తారా అంటూ మండల వ్యవసాయాధికారి రామకృష్ణు దుపై మండల పరిధిలోని లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గ్రామానికి చెందిన పలువురు రైతులతోపాటు వచ్చిన మాజీ సర్పంచ్ అక్కడేవున్న తహశీల్దార్ మహబూబ్‌బాషా సమక్షంలో ఏవో రామకృష్ణుడును నిలదీశారు. మా గ్రామంలో అర్హులైన వారు పదుల సంఖ్యలో ఉన్నారని వారికి ఉచిత విత్తనం ఇవ్వకుండా మీకు ఇష్టమొచ్చిన వారికి ఎలాపంపిణీచేస్తారని మారైతులకు విత్తనంఇచ్చి తీరాలని పట్టుబట్టారు. మాకు ముందే తెలిస్తే అడ్డుకుంటా మన్నా ఉద్దేశంతో విత్తన పంపిణీ కూడా గుట్టుచప్పుడు కాకుండా ఆదివారం నిర్వహించారని రాయలసీమ రైతు ఉత్పత్తిదారుల సంఘంపై మండిపడ్డారు. తాము అర్హులైన రైతుల జాబితా ఇస్తామని వారందరికీ విత్తనంఇవ్వాలని డిమాండ్‌చేశారు. దీంతో స్పందించిన ఏవో రామకృష్ణుడు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగానే అర్హులకే ఉచితవిత్తనాన్ని అందించడం జరిగిందని అర్హులజాబితా ఉన్నఫలంగా తయారు చేసినదికాదని ఆరేడు నెలల క్రితమే తయారైందని ఎవరైనా అనర్హులు ఉంటే తొలగిస్తామన్నారు. ఉచితవిత్తనం ఇచ్చే సమయంలో విత్తనం పొందిన రైతుల నుండి పకడ్బందీగా అగ్రిమెంటు రాయించడం జరిగిందని ఇందులో ఉచితవిత్తనం ఎక్కడాదుర్వినియోగంకాలేదన్నారు. అర్హులు ఉంటే వ్యవసాయ సిబ్బందిని గ్రామానికి పంపి విచారణ జరిపించి విత్తనం అందిస్తామని ఈ విషయమై రాయలసీమరైతు ఉత్పత్తిదారులసంఘంనిర్వాహకులతో మాట్లాడుతానని భరోసా కల్పించడంతో మాజీ సర్పంచ్ ఆందోళన విరమించారు. వ్యవసాయసిబ్బంది, రాయలసీమ రైతుఉత్పత్తిదారులసంఘం ప్రతినిధులను అర్హులను గుర్తించడానికి గ్రామానికి పంపినట్లు ఏవో తెలిపారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

-డిఆర్‌ఓకు విన్నవించిన నెలగొండ గ్రామ సర్పంచు పాటిల్ భాగ్యమ్మ



డిఆర్‌ఓ మలోలకు వినతిపత్రం ఇస్తున్న నెలగొండ గ్రామ సర్పంచు భాగ్యమ్మ

గుంతకల్లు, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని నెలగొండ గ్రామ పంచాయితీ పరిధిలో చేసిన పలు రకాల అభివృద్ధిపనుల పెండింగ్‌బిల్లులు చెల్లించేలా చర్యలుతీసుకోవాలని ఆ గ్రామ సర్పంచు పాటిల్‌భాగ్యమ్మ సోమవారం అనంతపురంలోని ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో డిఆర్‌ఓ మలోలకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రజలఅవసరాలరీత్యా 2024 సెప్టెంబర్ 10న గ్రామంలో 90 వేల రూపాయలతో ఎల్ఇడి వీధిలైట్లు, వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఐదుబోర్లకు నాలుగుమార్లు మోటార్లమరమ్మతులు చేయించామన్నారు. అలాగే పారిశుద్ధ్య పనులు, పైపు లీకేజీ పనులు, ఎస్‌సి కాలనీలో కొత్తమోటర్‌ఏర్పాటు తదితరపనులను చేయించడం జరిగిందని పేర్కొన్నారు. పనులకు సంబంధించిన జిఎస్‌టిబిల్లులు గ్రామకార్యదర్శికి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆయన పెడచెవిన పెడుతూ కాలయాపన చేస్తున్నారే తప్పా బిల్లులు చేయడం లేదని వాపోయారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా ఈ విషయమై డిఆర్‌ఓకు విన్నవించామని ఆమె తెలిపారు.

# శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బిజెపి నివాళులు

కణేకల్, జూన్ 23: ప్రభాతవార్త

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత డా. శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ ను కణేకల్ బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కురువ తిప్పేస్వామి మాట్లాడుతూ, దేశం కోసం ఒకే దేశం ఒకే రాజ్యాంగం అనే సంకల్పంతో తన ప్రాణాలను అర్పించిన మహానేత డా. శ్యామప్రసాద్ ముఖర్జీ త్యాగాలు దేశ ప్రజలకు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ సీనియర్ నాయకులు నాగభూషణం మీసాల రవి కురుబ నాగరాజు బూత్ కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

05ATP23_05ATP23.qxd 23-06-2025 PM 10:45 Page 1



# రేషన్ దుకాణాలపై జె.సి ప్రత్యేక నిఘా

- అవకతవకలకు పాల్పడితే డీలర్‌షిప్ కట్ - స్టోర్ డీలర్ల సమావేశంలో ఎమ్మెల్యే జె.సి





సమావేశంలో మాట్లాడుతున్న సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, పాల్గొన్న స్టోర్ డీలర్లు

**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా వున్న రేషన్ దుకాణాలపై ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రత్యేక నిఘా వుంచారు. పట్టణ, గ్రామాల్లో జరుగుతున్న రేషన్‌షాప్ వ్యవహారాలపై అంతర్గత అనుచరులతో ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర నివేదికను తెప్పించుకున్నారు. సోమవారం జె.సి నివాసంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిలు తాడిపత్రి మండలానికి చెందిన రేషన్‌షాప్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్‌షాపుల్లో జరుగుతున్న వ్యవహారాలపై ఫిర్యాదులు వస్తున్నాయని రేషన్ డీలర్లు తమ వ్యవహారశైలిని మార్చుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. రేషన్ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడితే మొహమాటం లేకుండా డీలర్‌షిప్ కట్ చేస్తామన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలని, తూకాల్లో వ్యత్యాసాలు లేకుండా చూసుకోవాలన్నారు. రేషన్ షాపులపై ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని తెచ్చేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్, మండలానికి చెందిన స్టోర్ డీలర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి



వినతిపత్రం అందచేస్తున్న గ్రామ సర్వేయర్లు

**పుట్లూరు, జూన్ 23 ప్రభాతవార్త**

గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పుట్లూరు మండల గ్రామ సర్వేయర్లు సోమవారం తహాశీల్దార్, ఎంపిడిఒలకు వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్వేయర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వేయర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలంలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలన్నారు. అలాగే అంతర్ జిల్లా బదిలీలు ఇవ్వాలని కోరారు. తాము సర్వీసులోకి చేరి 6 సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు ప్రమోషన్, టెక్నికల్ పే ఇవ్వలేదన్నారు. కావునా తమ న్యాయపరమైన సమస్యలకు పరిష్కారం చూపే వరకు పెన్‌డౌన్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియచేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు ఆనంద్, మాధవి, భార్గవి, లోహిత, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జూన్ 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 88 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, కేశవరెడ్డి, రామచంద్రారెడ్డి, మొద్దుగాల్ల గంగాధర్, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## పంచముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు



**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు పంచముఖ కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాకింగ్‌పై మహిళలకు అవగాహన



మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

గత కొన్ని రోజులుగా తాడిపత్రి పట్టణ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చైన్ స్నాచింగ్ దొంగతనాలపై పట్టణ సిఐ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే మహిళలకు చైన్ స్నాచింగ్ దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ జనసంచారం లేని ప్రదేశాల్లో వాకింగ్ చేయకూడదని జనావాసాల మధ్య వాకింగ్ చేయాలని సూచించారు. హెల్మెట్ ధరించి కర్చీఫ్ ముఖానికి చుట్టుకుని అనుమానాస్పద స్థితిలో సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు తెలియచేశారు.

## ప్రెస్‌క్లబ్‌కు రూపాయి డాక్టర్ ఆధ్వర్యంలో పరికరాల వితరణ



పరికరాలు అందచేస్తున్న డాక్టర్ అనిల్‌ప్రసాద్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయ సమావేశం నిర్వహించడానికి ఇటీవల కాలంలో శ్రవణ యంత్ర పరికరాలు సక్రమంగా పనిచేయకపోవడంతో సమావేశాలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ విషయాన్ని పాత్రికేయులు రూపాయి డాక్టర్‌గా రాయలసీమ ప్రాంతంలో సుపరిచితుడైన తాడిపత్రి పట్టణానికి చెందిన డాక్టర్ చామల వెంకటఅనిల్‌ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి ఆయన దాదాపు 16 వేల రూపాయలు వెచ్చించి పాత్రికేయుల సమావేశాలు నిర్వహించడానికి అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను సోమవారం స్వయంగా ప్రెస్‌క్లబ్ సెక్రెటరీ భాస్కర్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా రూపాయి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ జర్నలిజం అనేది నిత్యం వత్తిళ్ళతో కూడుకున్న సామాజిక సేవ వంటిదన్నారు. జర్నలిస్టుల కోసం మధుమేహవ్యాధి నిరోధక చికిత్సను అందించడానికి తాను సిద్ధంగా వున్నానని స్పష్టం చేశారు. అందుకోసం ప్రెస్‌క్లబ్‌లో ఒకరోజు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి అనంతరం జిల్లా వ్యాప్తంగా వున్న పాత్రికేయులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ట్రెజరర్ వీరశేఖర్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు జంబుల రమేష్‌రెడ్డి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపరిశ్రమల శాఖ జిఎంను కలిసిన రామాంజనేయులు



జిఎం శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న రామాంజనేయులు

**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

అనంతపురం డిఐసి జిల్లా చిన్న పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస్‌యాదవ్‌ను సోమవారం తాడిపత్రి పట్టణానికి చెందిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని బడుగు బలహీన వర్గాల వారికి పారిశ్రామికవేత్తలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీ రుణాలు అర్హులైన వారికి అందించేందుకు మీ సహకారం వుండాలని డిఐసి జిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షులు మహానంది, మల్లికార్జున, ఎంఇఎఫ్ అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ రాజా, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు టి. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

పట్టణంలోని అంబేద్కర్‌నగర్ 208వ బూత్‌లో సోమవారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఒక గొప్ప భారతీయ రాజకీయవేత్త, న్యాయవాది, విద్యావేత్త అన్నారు. ఆయన అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమలశాఖామంత్రిగా పనిచేశారన్నారు. స్వార్ధపాలకుల, దేశవిచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ఏన్నో పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రంగనాథరెడ్డి, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్, సంజీవరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనాయకులు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అమరవాణి, బాలు, పవన్, ప్రభాకర్, పెద్దన్న, రామాంజనేయులు, భద్రయ్య, బ్రహ్మయ్య, కుళ్లాయప్ప, ధనుంజయ, వినయ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యల్లనూరు ఏపిఒగా ఓబిరెడ్డి బాధ్యతలు

**యల్లనూరు, జూన్ 23 ప్రభాతవార్త**

యల్లనూరు మండల ఏపిఒగా ఓబిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపిఒగా విధులు నిర్వహిస్తున్న షబ్బీర్‌బాష కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో అనంతపురం డ్వామాలో విధులు నిర్వహిస్తున్న ఓబిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించి ప్రజలకు అందుబాటులో వుంటూ పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- టిడిపి నూతన కమిటీల ఎన్నికలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్



ఎంపికైన నూతన కమిటీ సభ్యులతో పట్టణ అధ్యక్షులు

**కదిరి, జూన్ 23 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన కార్యకర్తలు, నాయకులపై ఉందని టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు వార్డు ఇన్‌చార్జులుగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ విలేకర్లకు తెలిపిన వివరాల మేరకు మున్సిపల్ పరిధిలోని 14, 17, 18, 34, 36 వార్డుల్లో వార్డు ఇన్‌చార్జులుగా మహబూబ్‌బాషా, సావిత్రమ్మ, ఇర్ఫాన్, ఫరూక్, శ్రీరాములు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులుగా హరినాథ్‌లను నూతన వార్డు కమిటీలుగా కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అలాగే వార్డు అధ్యక్షులుగా ఇమామ్ అక్రమ్ మౌలానా, జెకె జాఫర్ అలీ, నరసింహులు, గంగన్నలను ఎన్నుకున్నామన్నారు. వార్డుల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ పీరా, ఇలియాజ్, నూరు, గంగిశెట్టిలు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌పై కేసు నమోదు

**కదిరి, జూన్ 23 ప్రభాతవార్త**

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు 2022 సంవత్సరంలో పన్ను చెల్లించడానికి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ప్రజలకు ఎండ తీవ్రత తగలకుండా రేకుల షెడ్డును ఏర్పాటు చేశారన్నారు. అయితే తొలగించిన రేకుల షెడ్డు, ఇనుపసామాన్లు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిల్వ ఉంచారన్నారు. అయితే అప్పటి 32వ వార్డు కౌన్సిలర్ (మున్సిపల్‌వ ఇస్ చైర్మన్) రాజశేఖర్‌రెడ్డి అధజకారాన్ని అడ్డం ప ఎట్టుకుని మోసపూరితంగా సుమారు లక్ష రూపాయలు గల ఇనుప రేకులను స్వాహా చేసినట్లు మున్సిపల్ కమిషనర్‌కిరణ్‌కుమార్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. కమిషనర్ ఫజర్యాదు మేరకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, మరికొంత మ ందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అమడగూరు, జూన్ 23 ప్రభాతవార్త**

దేశ అఖండత్వం కోసం బలిదానం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఇండ్లూరి రాము దుకాణం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి వేమనారాయణ, సురేంద్రరెడ్డి, లీలావతి, లక్ష్మీపతి, తుమ్మల బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మండల తహాశీల్దార్‌గా సయ్యద్ షాబుద్దీన్



తహాశీల్దార్‌ను సత్కరిస్తున్న ఈ సర్వే డిప్యూటి తహాశీల్దార్ మల్లికార్జున

**తనకల్లు, జూన్ 23 ప్రభాతవార్త**

తనకల్లు మండల తహాశీల్దార్‌గా సయ్యద్ షాబుద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుక్కపట్నం నుండి తనకల్లుకు రావడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో వుంటూ నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని, ఎవరికి ఎలాంటి సమస్య లేకుండా చూస్తానని ఆయన పేర్కొ న్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌ను రీ సర్వే డిప్యూటి తహాశీల్దార్ మల్లికార్జున, విఆర్‌ఒలు నరసింహులు, గంగాధర్, తదితరులు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## సమైక్యతా వాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ



నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూన్ 23, ప్రభాతవార్త**

జనసంఘ్ వ్యవస్థాపకుడు, జాతీయ సమైకత్యకు, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహానేత, విద్యావేత్త, ప్రముఖ రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని బిజెపి మండల కన్వీనర్ వీరాంజినేయులు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిజెపి పార్టీని స్థాపించిన దేశం మొత్తాన్ని ఏకీకృతం చేసిన మహనీయుడన్నారు. జ్ఞానం, నిజాయితీతో పాటు గొప్పవ్యక్తిత్వం గల వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం అనే సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. ఇందులో భాగంగా 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమైన నేత అన్నారు. ముఖర్జీ వర్ధంతి రోజును బలిదాన్ దివస్‌గా బిజెపి పార్టీ నిర్వహిస్తోందన్నారు. ఆయన స్పూర్తి వల్లే కేంద్రంలో బిజెపి సుస్థిర పాలన సాగిస్తోందన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో పయనించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, అశ్వర్థప్ప, క్రిష్టప్ప, నీలకంఠారెడ్డి, సుబ్బరాజు, నాగప్ప, వెంకటరమణ, వేమనారాయణ, సూర్యనారాయణరెడ్డి, మహేష్, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంత మండలాల్లో వెలుసు బాట కల్పించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయం ఉద్యోగులు

**నల్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త**

నల్లచెరువు నల్లచెరువు మండల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు సోమవారం మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో రఘునాథ్ గుప్తాకు సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ఆయన మేము మా సొంత మండలాల్లో ఉద్యోగం చేసేందుకు వెలుసుబాట రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని నల్ల చెరువు మండల సచివాలయ ఉద్యోగులు కోరారు. జీవో నెంబర్ 5. ను రద్దు చేసి సొంత మండలాల్లోని విధులు నిర్వహించుకునేలా తమకు న్యాయం చేయాలని మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట. నిరసన వ్యక్తం చేశారు అలాగే హేతు బద్దకరణ చేయుట వలన మిగులుగా ఉన్న ఉద్యోగాలను స్పష్టత వచ్చే వరకు బదిలీ ఆపాలని డిమాండ్ చేశారు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు అలాగే 9. నెలలు ఆలస్యముగా ప్రొబేషన్ డిక్లేర్ చేయడం వలన కోల్పోయిన 9 నెలల బకాయి జీతాలు కూడా ఇవ్వాలని ప్రభుత్వమును కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాన్ని, ఇంటిని మంజూరు చేయండి

**నంబులపూలకుంట, జూన్ 23 ప్రభాతవార్త**



తహాశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

మండలంఒలని పలు గ్రామాలలో ఇండ్లులేని నిరుపేదలు దుర్భర జీవితాన్ని కొనసాగిస్తున్నారు. బాడుగ ఇండ్లలో నివాసం ఉంటూ నిత్యం సంపాదించినదంతా బాడుగకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఏర్పడిందన్నారు. కావున 14 గ్రామ పంచాయితీలలో ఇంటి పట్టా 3 సెంట్లు, పక్క గృహాలు మంజూరు చేయాలని నంబులపూలకుంట మండల సిపిఎం నేతలు ఎన్.గెంగిరెడ్డి, మల్లిరెడ్డి, నాగరాజు, కె.బాలాజీ, ధర్మరెడ్డి, శ్రీనివాసులు, నాగార్జున, తదితరులు తహాశీల్దారుకు వినతిపత్రం అందజేసి కోరారు.

## ఆలుపెరగని పోరాట యోధుడు కామ్రేడ్ రామిరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



కామ్రేడ్ రామిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న రామకృష్ణ

**పెద్దవడుగూరు, జూన్ 23 ప్రభాతవార్త**

అలుపెరగని పోరాట యోధుడు కామ్రేడ్ రామిరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని కామ్రేడ్ రామిరెడ్డి స్వగృహానికి కె.రామకృష్ణ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ రామిరెడ్డి సిపిఐ పార్టీకి ఆకర్షితులై 1976లో పార్టీ సభ్యత్వం స్వీకరించి సిపిఐ పార్టీలో చేరారన్నారు. అప్పటినుండి పార్టీ చేపట్టే ఉద్యమాలు పోరాటాల్లో నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాలు, రైతుల పక్షాన చురుగ్గా పాల్గొంటూ మండల ప్రజల మన్నలను పొందారన్నారు. అదేవిధంగా 1995లో పెద్దవడుగూరు సర్పంచు ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీ చేసి ఘన విజయం సాధించాడన్నారు. 1995 నుండి 2000 సంవత్సరం వరకు పెద్దవడుగూరు మండల సర్పంచుగా పని చేస్తూ గ్రామాభివృద్ధికి నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తూ గ్రామపంచాయతీ ప్రజల మన్ననలను పొందారన్నారు. మండలంలోని పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పెత్తందారుల కుట్ర కేసులో భాగంగా ఏడు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారన్నారు. పార్టీ రామిరెడ్డి కుటుంబ సభ్యులకు అండగా వుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఆయనతో పాటు సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న, రంగనాయకులు, హుస్సేన్‌పీరా, రామయ్య, సుధాకర్‌గౌడ్, ఓం నారాయణ, శ్రీనివాసరెడ్డి, గొడ్డలి రాముడు వున్నారు

## యువతపోరులో పాల్గొన్న రమేష్‌రెడ్డి




కార్యక్రమంలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జూన్ 23 ప్రభాతవార్త**

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమంలో భాగంగా అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా కార్యక్రమం తలపెట్టారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## బెంగళూరుకు వలస వెళ్లిన అమడుగూరు వాసి మృతి

**అమడగూరు, జూన్ 23 ప్రభాతవార్త**



నరసింహామూర్తి (ఫైల్‌ఫోటో)

బెంగళూరుకు వలస వెళ్లిన అమడుగూరు పంచాయతీ పేరవాండ్లపల్లి గ్రామానికి చెందిన భావతి లక్ష్మీనరసప్ప కుమారుడు నరసింహామూర్తి (35) సోమవారం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. బెంగళూరులోని వంగసంద్ర ఏరియాలో నరసింహామూర్తి గృహ నిర్మాణ పనులు సాగిస్తూ జీవనం సాగించేవాడు. ఇందులో భాగంగా హౌసింగ్ స్విఫ్టింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుండి కిందపడి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. మృతునికి బెంగళూరులో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని సొంత గ్రామం పేరవాండ్లపల్లికి తరలించినట్లు తెలిపారు.

# ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి పైప్‌లైన్ ట్రయల్ రన్ సక్సెస్..!

## - మరో వారం రోజుల్లో పంపింగ్‌ను చేపట్టేందుకు అధికారుల కసరత్తు - రూ.16.35 కోట్లతో 17.2 కి.మీల పైప్‌లైన్, 4 లక్షల లీటర్ల సంప్ ఏర్పాటు - నూతన స్కీమ్ నుండి అదనంగా రానున్న మరో 80 లక్షల లీటర్ల నీరు - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో తీరనున్న తాగునీటి కష్టాలు



ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు ఈ ఏడాది జనవరి 1న భూమిపూజ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ (ఫైల్‌ఫోటో)



ట్రయల్ రన్ నిర్వహించగా ఉరవ కొండ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవ రణంలోని సంప్‌లోకి ఉదిరిపికొండ నుండి వస్తున్న నీరు

ఉరవకొండ, జూన్ 23 ప్రభాతవార్త

కూడేరు మండలంలోని ఉదిరిపికొండ గ్రామం నుండి ఉరవ కొండకు నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్ ట్రయల్ రన్ సక్సెస్ అయింది. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఐజయ్య, సైట్ ఇంజనీర్ దాక్షాయణి, పనులు నిర్వహించిన సంస్థ ప్రతినిధులు సోమవారం ఉదయం ట్రయల్ రన్ నిర్వహించి పైప్‌లైన్ పొడవునా ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా అంటూ పర్యవేక్షించారు. జల్ జీవన్ మిషన్ కింద 21,54,80,000 రూపాయల అంచనా వ్యయంతో ఉరవకొండ పట్టణంతో పాటు మండలంలోని 27 గ్రామాలకు తాగునీటి సరఫరా సదుపాయాన్ని 100శాతం ఎఫ్.హెచ్.టీ.సీలు, 55 ఎల్పీసీడీతో ఏర్పాటు చేసే పనులను ఈ ఏడాది జనవరి 1వ తేదీన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భూమిపూజ చేసి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఒంగోలుకు చెందిన బార్ ఇన్‌ఫ్రాకాన్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 16.35 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్‌ఎస్ కార్యాలయం ఆవరణంలో 4 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంగల సంపు, ఉదిరిపికొండ నుండి ఉరవకొండ వరకు 17.2 కిలోమీటర్ల పొడవునా నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో నూతన పైప్‌లైన్‌ను లాంఛనంగా ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నూతన పైప్‌లైన్ దా ్వరా నీటి పంపింగ్ జరిగితే ఈ స్కీమ్ ద్వారా మరో 80 లక్షల లీటర్ల నీరు వస్తుందని అధికారులు చెబుతు న్నారు. ఇప ్పటికి నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ నుండి 20 లక్షల లీటర్లు, పీఏబీఆర్ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నుండి మరో 20 లక్షల లీటర్ల నీరు వస్తోందని చెబుతున్నారు. ఉదిరిపికొండ స్కీమ్ నీళ్ళు వస్తే ప్రధానంగా ఉర వకొండ పట్టణంలో తాగునీటి సమస్య దాదాపు పరిష్కారమవుతుందని అంటున్నారు.

# పిజిఆర్‌ఎస్‌కు వచ్చే అర్జీదారులను సిరునవ్వుతో పలకరించాలి

## - అర్జీదారులు చెప్పే సమస్యలను అధికారులు ఓపికతో వినాలి - డిఆర్ఓ మలోల



అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్ఓ మలోల



పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 23 ప్రభాతవార్త

పిజిఆర్‌ఎస్‌కు సమస్యలతో వచ్చే అర్జీదారులను అధికారులు చిరునవ్వుతో ఆహ్వానించాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్పే సమస్యలు వింటూ అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం డిఆర్ఓ అధికారులతో మాట్లా డుతూ జిల్లాలోని వివిధ మండలాల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చే అర్జీదా రుల నుండి అధికారులు అర్జీలను స్వీకరించడం జరుగు తుందని తెలిపారు. అర్జీదారులను అధికారులు రిసీవ్ చేసుకొనే సమయంలోనే అర్జీదారులు వారి సమస్య పరిష్కారం అవుతుందని కొంత సంతృప్తి చెందేలా అధికారులు వ్యవ హరించాలన్నారు. ముందుగా అర్జీదారుని కూర్చోబెట్టి ఏమిటి మీ సమస్యని వారిని మర్యాద పూర్వకంగా అడిగి తెలుసుకోవాలన్నారు. పరిష్కారం చేయగలిగినది అయితే పరిష్కారం చేయాలని, పరిష్కారం కాకుంటే ఎందు వల్ల పరిష్కారం కాలేదన్న విషయా న్ని అర్జీదారునికి అర్థమ య్యే విధంగా తెలియచేయాలన్నారు. సమస్య పరిష్కరించేందుకు కొంత గడువు వుంటుం దని ఆ సమయం లోగా సమస్య పరిష్కారం లేదా పరిష్కారం జరగకపోతే ఎందువల్ల పరిష్కారం కాలేదన్న సమాచారాన్ని అర్జీదారునికి వాట్సాప్ ద్వారాను, నేరుగాను లేదా పోస్టు ద్వారా సమా చారాన్ని అందించాలన్నారు. అప్పుడే అర్జీదారులకు ప్రభుత్వ అధికారులపై నమ్మ కం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచా యతీ అధికారి నాగరాజు నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృ ష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఈబి.దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు. జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం పిజిఆర్‌ఎస్ కార్యక్రమానికి 91 పిటీషన్లు



ఫిర్యాదు స్వీకరిస్తున్న మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి మహబూబ్‌బాష

అనంతపురం కలెక్టరేట్, జూన్ 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలో గుంతకల్లు డిఎస్‌పి ఏ.శ్రీనివాస్, మహిళా డిఎస్‌పి ఎస్.మహబూబ్‌బాషాలు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 91 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్‌పిలు ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసు కున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధా న కార్యాలయానికి పం పాలని సూచించారు. వికలాం గులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదుల కు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# జాప్యం జరగకుండా సమస్యలు పరిష్కరించండి - డిఆర్ఓ విజయ సారథి



ప్రజల సమస్యలు ఆలోచిస్తున్న డిఆర్ఓ విజయసారథి

పుట్టపర్తి(కలెక్టరేట్), జూన్ 23, ప్రభాతవార్త

అర్జీదారుల సమస్యలు ఎటువంటి జాబ్ లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని డిఆర్వో విజయసారథి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని గ్రీవిన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విజయసారథి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో విజయసారథి మాట్లాడుతూ పుట్టపర్తి 64, పెనుకొండ 71, ధర్మవరం 48, కదిరి డివిజన్ల నుండి 28 వివిధ సమస్యలపై ప్రజలనుండి మొత్తం 212 అర్జీలను స్వీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, ఏపీఎంఐపీ పీడీలు నరసయ్య, సుదర్శన్, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల జేడిలు సుబ్బారావు, చంద్రశేఖర్ రెడ్డి, శుభదాస్, ఆర్టీసీ ఆర్ ఎం. మధు సూద ్న్, డిఎంహెచ్ఓ ఫైరో జ్ బేగం, డిపివో స మత, వివిధ శాఖల అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జవాబు దారిగా పనిచెయ్యాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

కదిరి, జూన్ 23 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిపై భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య పేర్కొన్నారు. సోమవారం కదిరి పట్టణ 2వ మండల మహా సభ సందర్భంగా ఆర్ ఎస్ రోడ్డులో భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎన్జీవో హోమ్ లో సీపీఐ పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన 2వ మండల మహా సభకు ముఖ్య అతిధిగా వేమయ్య యాదవ్ హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీపీఐ పార్టీ నూరేళ్ళ చరితం త్యాగాల భరితమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జవాబు దారిగా పనిచెయ్యాలని హితువు పలికారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి ఏడాది కాలం పూర్తి అయిన ప్పటికీ సూపర్ సిక్స్ పథకాల అమలులో జాప్యం జరుగుతుందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సూపర్ సిక్స్‌లో భాగమైన గ్యాస్ సబ్సిడీ ఒక నెల మాత్రమే లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిందని, తల్లికి వందనం ఏడాదికి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి రూ.15000 చెప్పి అందులో 2వేలు పాఠశాల అభివృద్ధి పేరుతో కోత పెట్టడం, తల్లికి వందనం పథకంలో సగానికి పైగా లబ్ధిదారులకు డబ్బులు పడలేదని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇంకా డబ్బులు జమ కాలేదన్నారు. హంద్రీనీవా కాలువ పథకానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకుంటున్న ప్రభుత్వం పిల్ల కాలువలు తవ్వకుండా కేవలం లైనింగ్ పనులతో కుప్పానికి నీరు తీసుకెళ్లడం సరికాదన్నా రు. రైతు ఆత్మహత్యలు, వలసలు ఆపడానికి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 100శాతం సబ్సిడీ అందించాలని కోరారు. రైతులకు కూటమి ప్రభుత్వం గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ఇంటింటి మద్యం అందిస్తుందని ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్ని కల హామీల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని గ్రామాలలో పేదలకు మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరా రు. అనంతరం 21 మందితో నూతన మండల శాఖను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేంద్ర చౌదరి,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కదిరప్ప, సహాయ కార్యదర్శి రమణ, సిపిఐ తాలూకా కార్యదర్శి నళ్ళజోడు పవన్, సహాయ కార్యదర్శి హసన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర, పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శి మధు నాయక్, సిపిఐ మండలాల నాయకులు రెడ్డెప్ప, శ్రీరాములు నాయుడు, చలపతి, వెంకట రమణ, మహిళా సమాఖ్య నాయకురాలు శోభారాణి భవాని విమలపై ఇంద్రబాయి శాంతమ్మ పాల్గొన్నారు.

# సమిష్టి గా కృషిచేసి బ్యాంకును అభివృద్ధి పథంలో నడుపుదాం

## - ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి

అనంతపురం వైద్యం జూన్ 23 ప్రభాతవార్త

ఏ డి సి సి బ్యాంకు సిబ్బంది, బ్యాంకుకు అనుబంధంగా ఉన్న సొసైటీ సిబ్బంది, బ్యాంకు కార్యవర్గ సభ్యులు సమిష్టిగా కృషిచేసి బ్యాంకును అభివృద్ధి పథంలో నడుపుదాం బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు. ఏ డి సి సి బ్యాంక్ 129వ మహాజనసభ సమావేశం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బ్యాంకు నిరర్థక ఆస్తులను తగ్గించి డిపాజిట్లు సంఖ్యను పెంచే దిశగా చర్యలు చేపడుతామని ఇందుకు ప్రతి ఒక్క సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల సేవలు గురించి ఖాతాదారులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సందర్భంగా 2024 25 ఆడిట్ రిపోర్టును బ్యాంకు సీఈవో సురేఖా రాణి ప్రవేశపెట్టగా అందులో జమ ఖర్చులు బడ్జెట్ కేటాయింపులు లను ఆమోదిం చారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం అనురాధ, జిల్లా సహకా ర అధికారి అరణ కుమారి ,బ్యాంక్ సీనియర్ అధికారులు మరియుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పర్సన్ ఇన్ చార్జెలు తదితరులు పాల్గోన్నారు

# ఈ రోజైనా కౌన్సిలింగ్ జరిగేనా ? - నేడు ఎంటిఎస్ టీచర్లకు కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 23 ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎంటిఎస్ టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. అయితే అనంతపురం జిల్లాలో 693 ఖాళీలను గుర్తించి అక్కడికి 594 ఎంటిఎస్ టీచర్లను బదిలీ చేయడానికి కౌన్సిలింగ్ నిర్వహించగా ఇందుకు ఒక్క టీచర్ కూడా హాజరుకాకుండా బాయికట్ చేశారు. కౌన్సిలింగ్ నిర్వహించడానికి వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు, తన సిబ్బంది మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం వరకు కౌన్సిలింగ్ కేంద్రంలోనే టీచర్ల కోసం ఎదురు చూశారు. అయితే ఎంటిఎస్ టీచర్లు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు జిల్లా సైన్ సెంటర్ లో బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఇందుకు పలు ఉపాధ్యాయ సంఘాలు కూడా మద్దతు తెలిపాయి. అందువలన కౌన్సిలింగ్ ప్రక్రియ ఆగిపోయింది. ఎంటిఎస్ టీచర్లలో చాలామంది పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నారని, ఖాళీలు కూడా దూరప్రాంతంలో ఉన్నాయని, ప్రభుత్వం కూడా జీతం రూ.32670 ఇస్తుందని, ఈ జీతంతో దూరప్రాంతాలకు వెళ్లి డ్యూటీ చేయాలంటే చాలా ఇబ్బందులు వస్తాయని, అందువలన మున్సిపాలిటీల్లో ఉన్న దాదాపు 300 ఖాళీలలో సగం ఖాళీలు ఎంటిఎస్ టీచర్లకు చూపించాలని, పలు డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ డిమాండ్లను జిల్లా విద్యాశాఖ అధికారి కూడా కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

అయితే ఆ డిమాండ్లకు కమిషనర్ నుండి ఎలాంటి స్పందన రాలేదని తెలిసి. కమిషనర్ ఆదేశాల మేరకు తిరిగి మంగళవారం 2008, 1998 ఎంటిఎస్ టీచర్లకు జిల్లా సైన్ సెంటర్లో ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఎంటీఎస్ టీచర్లు అందరూ తప్పకుండా హాజరు కావాలని కోరారు. అయితే జిల్లా విద్యాశాఖ చూపిస్తున్న ఖాళీల్లో ఎలాంటి మార్పులు లేవు. అయితే ఈ నేపథ్యంలో ఎంటిఎస్ టీచర్లు కౌన్సిలింగ్ కు హాజరు అవుతారా? లేక మళ్లీ బాయికట్ చేస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

# గ్రామ సర్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ సర్వేయర్లు



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న సర్వేయర్లు

శింగనమల, జూన్ 23 ప్రభాతవార్త

గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు శేషారెడ్డి కి, ఎంపిడిఓ భాస్కర్‌కు మండల పరిధిలోని గ్రామ సర్వేయర్లు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తి అయినా ఎటువంటి పరిష్కారం, రెగ్యులరైజేషన్, ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ అమలు చేయు విధానంలో మాకు తీవ్ర నష్టం జరుగుతోందని కావున న్యాయ పరమైన విన్నపాలు పరిష్కారం చూపే వరకు మేము పెన్ డౌన్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు తీర్మాణిం చినట్లు పేర్కొ న్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా సచివాలయ సిబ్బందిని హేతు బద్ధీకరణ చేస్తున్నారు.

భూ సర్వేయర్లు అయిన మాకు జనాభా ప్రాతిపదికన కాకుండా రెవెన్యూ విస్తీర్ణం మేరకు హేతుబద్దీకరణ చేయాలని కోరారు. హేతుబద్దీకరణ చేస్తున్న సర్వే యర్లను వారి సమ్మతితోనే కౌన్సిలింగ్ ద్వారా ప్రక్రియ చేసి మహిళా ఉద్యోగులు, కుటుంబ పోషణ నిమిత్తం ఇతర డిపార్ట్‌మెంట్‌కి వివిధ స్థానాల కు పంపే మునుపు ఉద్యోగుల సమ్మతి మేరకు జరగాలని, వారికి స్పెషల్ అలవెన్స్ కల్పిస్తూ, ఒకే డిపార్ట్‌మెంట్ సర్వీస్ రూల్స్ మెయింటేన్ చేస్తూ వారికి పదోన్నతులు కల్పించాలని, ప్రమోషన్లు ఇచ్చి ట్రాన్స్‌ఫర్స్ చేయాల న్నారు. ఈ కార్యక్రమ ంలో సర్వేయర్లు శివానంద, బ్రహ్మయ్య, పవన్‌కు మార్, ఎన్.అలీబాషా, విజయ్ కుమార్, పి.భాస్కర్, బి.అలేఖ్యా, బి.వాణి, సిఆర్.నాగనందిని, అరున్ కుమార్, సందిప్, ఆకాష్‌లు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులకు విలువ లేదా...? యంపిపి హేమలత



మాట్లాడుతున్న యంపిపి హేమలత

ఆత్మకూరు జూన్ 23 ప్రభాతవార్త

టిడిపి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా పోయింద ్ని,ప్రభుత్వ అధికారులు అహంకార ధోరణి వీడి ప్రజల సేవ చేయాలని యంపిపి హేమలత ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం యంపిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సంబంధించిన ఏవైనా కార్యాక్రమాలు నిర్వహిస్తుంటే ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం కూడా ఉండడం లేదన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధు లను గౌరవవించాలనే కనీస బాధ్యతను కూడా విస్మరిస్తూన్నారని మండి పడ్డారు.అధికారులు తమ బాధ్యతను మరచి అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా పని చేస్తున్నారని,అధికార పార్టీ నాయకులు చెప్పే పనులను చక్కదిద్దే వ్యవహారాల్లో నిమగ్నం కావడం సిగ్గు చెట్టన్నారు.అధికార పార్టీ సేవలను పక్కనబెట్టి ప్రజలకు సేవ అందిస్తే బాగుంటుందని సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యంపిపి ఉన్న అధికారులు అనుమతి లేకుండా ఎలా వెళ్తారని ప్రశ్నించారు.ప్రోటోకాల్ పాటించడం అధికారులు మరచిపోయారని ఆగ్రహవ వ్యక్తపరిచారు.అధికార పార్టీ నాయకులతో అధికారులు కుమ్మక్కై అధికార దుర్వినియోనికి పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నా యన్నారు. ఉన్నతాధికారులు మండల అధికారులపై దృష్టిసారించి ప్రజకు సేవలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని యంపిపి హేమలత పైఅధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్.వి. డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు టిసిఎస్ కంపెనీలో గౌరవప్రదమైన ఎంపిక.



ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో కళాశాల యాజమాన్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 23 ప్రభాతవార్త

విద్యార్థులకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక టిసిఎస్ బిపిస్సీ ఇగ్నైట్ అండ్ స్మార్ట్ హియరింగ్ ప్రోగ్రాంలో స్థానిక ఎస్.వి. డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన 2022-2025 బ్యాచ్‌కు సంబంధించి నలుగురు విద్యార్థులు తగిన పరీక్షలు, ఇంటర్వ్యూను విజయ వంతంగా పూర్తి చెసి టిసి ఎస్ సంస్థలో ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమైన విషయం అని కళా శాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి సభాముఖంగా తెలిపారు. ఈ సం దర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎన్ ఎవి ప్రసాద్ ప్రసంగిస్తూ.. ప్రతి యొక్క విద్యార్థి ఉద్యోగానికి ఎంపిక కావడానికి కావల్సి న భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను, ఇతర నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే విద్యార్థులు ఉన్న త స్థాయికి వెళ్లగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డా.టి.శ్రీనివాసులు, గణిత శాస్త్ర విభాగాధిపతి సి.రవి కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి ఎస్. సాయిరాం, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## అందరి సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేద్దాం - ఎంపిడిఓ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జూన్ 23 ప్రభాతవార్త

అధికారులందరి సమన్వయం తో మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మం డల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికా రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భాస్కర్ మాట్లాడుతూ.. మం డల వ్యాప్తంగా తాగు నీటి సమస్య లేకుండా చూడాలని వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు రాకుండా వైద్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల లుపున: ప్రారంభమై నందున విద్యాధికారులు ప్రభుత్వం అందించే కిట్లు, తల్లికి వంద నం పథకం అందరికీ అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ నరసిం హరాజు, ఏపిఓ భాగ్యలక్ష్మి, వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య, ఉపాధి హామీ టిసి దామోదర్, డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గీత కులాల కు మద్యం షాపుల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

### ప్రోహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి రామమోహన్ రెడ్డి

అనంతపురం వైద్యం జూన్ 23 ప్రభాతవార్త

గ్రీత కులాల కు ప్రభుత్వం రిజర్వేషన్ పరంగా కేటాయించిన మద్యం షాపుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి రామమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని డిహిరేహాళ్ ఒక షాపు కి గౌండ్ల కులస్తులకు.రాయదుర్గం రూరల్ ఒక షాపు గౌడ కులస్తులకు. గుత్తి రూరల్ ఒక షాపు కి గౌడ్ కులస్తులకు. కంబదూర్ మండలం ఒక షాపు కి ఈడిగ కులస్తులు ఈ ప్రాంతాల్లో మద్యం షాపులు కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోవొచ్చునని. ఆన్లైన్ ఆప్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారుడు డిపాజిట్ రూపంలో రెండు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 30 వ తారీఖున దరఖాస్తుకు చివరి తేదీ అని. అదేవిధంగా వచ్చే నెల జూలై ఒకటో తారీకున జిల్లా కేంద్రంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి రామమోహన్ రెడ్డి కార్యాలయంలో లాటరీ నిర్వాణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

## జిల్లా లో ఖాళీ గా ఉన్న ఆశా కార్యకర్తల భర్తీ డి యం హెచ్ ఓ ఈ బీ దేవి

అనంతపురం వైద్యం జూన్ 23 ప్రభాతవార్త

అనంతపురము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నందు కమ్యూనిటీ ప్రాసెస్,నేషనల్ హెల్త్ మిషన్, పథకంలో భాగంగా అనంతపురము జిల్లాలో రూరల్ , అర్బన్ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న 58 మంది ఆశా కార్యకర్తల స్థానాలను నియామకం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానినిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తారీకు నుండి 30వ తారీకు 5:00 లోగా సంబంధిత సచివాలయాలు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## మెరిట్ లిస్ట్ పై అభ్యంతరాలను తెలియజేయండి

అనంతపురం వైద్యం జూన్ 23 ప్రభాతవార్త

డి సి హెచ్ ఎస్ పరిధిలోని వివిధ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 43 పారామెడికల్ ఉద్యోగాలకు రూపొందించిన ప్రొఫెషనల్ మెరిట్ లిస్టు పై ఏదేని అభ్యంతరాలు ఉన్న ఈనెల 23వ తేదీ నుండి 26వ తేదీ సాయంత్రం 5.30 గంటలలోగా అనంతపురం నగరంలోని సిడి ఆసుపత్రిలో ఉన్న డిసిహెచ్ఎస్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం ఏపిఓగా భాగ్యలక్ష్మి



ఏపిఓ భాగ్యలక్ష్మి

శింగనమల, జూన్ 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం శింగనమల మండలం ఏపిఓగా సోమవారం భాగ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈమె బొమ్మనహాల్ మండలంలో ఏపిఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై శింగనమల మండలానికి వచ్చారు.

## జిసిడిఓ గా కవిత బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జూన్ 23 ప్రభాతవార్త

అనంతపురం సమగ్రశిక్ష కార్యాలయంలో సోమవారం జిసిడిఓ గా కవిత బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్ లో జిసిడివో పోస్ట్ కు స్కూల్ అసిస్టెంట్ కవిత దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూ కూడా హాజరయ్యారు. ప్రతిభ ఆధారంగా జిసిడిఓ గా ఎంపికయ్యారు. బెలుగుప్ప మండలం గంగవరం హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కవిత జిసిడిఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత ఏపిసిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కార్యాలయం ఉద్యోగులు, టీచర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జిసిడిఓ రెండు రోజులు సెలవు పై వెళ్లారు. తిరిగి గురువారం విధులకు జాయిన్ అవుతారు. నూతన జిసిడిఓ గతంలో 2019 నుండి 2022 వరకు అసిస్టెంట్ జిసి డిఓగా పనిచేశారు. **జాయిన్ కానీ అసిస్టెంట్ ఏఎంఓ ఫణిరాజ్ :** నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూకు హాజరై ప్రతిభ ఆధారంగా అసిస్టెంట్ ఏఎంఓ (జనరల్) గా ఎంపికైన టీచర్ ఫణిరాజ్ సోమవారం జాయిన్ కాలేదు. అయితే ఆ ఆయనతోపాటు ఉత్తర్వులు అందుకున్న జిసిడిఓ కవిత జాయిన్ అయ్యారు. అయితే ఫణిరాజ్ కు జిల్లా విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు లో చిన్న తప్పులు ఉండటం వలన ఆయన జాయిన్ కాలేదని తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు ను సరిచేసి కొత్తగా ఇచ్చిన తర్వాత జాయిన్ అవుతారని సమాచారం.

## సర్పంచు పార్వతి కి పితృవియోగం



సర్పంచు పార్వతి తండ్రి తిప్పన్న పైల్‌ఫోటో

బుక్కరాయసముద్రం జూన్ 23 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచు ఎ. పార్వతికి పితృవియోగం జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే సర్పంచు పార్వతి తండ్రి ఎ.తిప్పన్న(65) అనారోగ్యంతో అనంతపురంలోని ఒ ప్రవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నాడు .స్వశకోశతో బాదపడుతుండేవారు దానికి తోడు గుండెజబ్బు (స్టోక్) రావడంతో సోమవారం ఉదయం 5-30 నిమిషాలకు చనిపోయినట్లు వైద్యు ప్రకటించారు.మృతదేహాన్ని గ్రామా నికి తీసుకరావడ ంతో విషయం తెలుసుకున్న వైసీపీ, టిడిపి నాయకులతోపాటు గ్రామస్తు, అధికారులు మృతద ేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని కోరుకున్నారు.